# చిగురించని జీవితం

నీరజ గడియారంవంక చూసింది.

ఏడు న్నరైంది! ఎదురుగా రోడ్డుమీద జనం రాకపోకలు అగుతున్నాయి. రాజశేఖరం ఇంకా రాలేదు.

ఆమె వీధి గదివైపు దృష్టి సారించింది. అక్కడ... చీకటి... ఆ గదిలో నివసించే శేఖరం మనసు నావరించిన చీకటిలా. చాలా అరుదుగాతప్ప ఆ గది, గదిలోని మనిషీ వెలుగు నింపుకోరు. నీరజ హృదయం ఆర్ద్రమైంది.

శేఖరం ఇక పెళ్లి చేసుకోడు... చేసుకోలేడు. గత జీవితంలో అతని హృదయానికి తగిలిన మొదటి ఆఘాతం ఏమీ తక్కువది కాదు.

మేఘాలలో మెరుపుకిమల్లే ఆమె ఆలోచనా తరంగాల్లో అంతర్లీనంగా భయం.

ఇక శేఖరం జీవితం ఇలా మోడులా మిగిలిపోవలసిందేనా?

ఒక్కసారి ఉలిక్కిపడి చూసిం దామె.

వరండాలో అడుగుల సడి. శేఖరం గదితలుపు తీసి లోపలికి వెళ్లాడు.

కొద్ది నిమిషాలు...

అతను దీపం వేసుకున్న జాడ లేదు. చీకట్లోనే కూర్చున్నాడన్నమాట! ఎందుకీ శిక్ష? ఎవరు వేశారీ శిక్ష? వసంతేనా?

నీరజ మనస్సు స్వాధీనం తప్పి భారంగా, బహు భారంగా గతంలోకి జారసాగింది.

* * *

"ఈ పెళ్లి జరిగితీరుతుంది, అక్కా!"

"జరగకూడదని నా అభిమతమూ కాదు. కాని... అమ్మా, నాన్నా..."

"అన్నీ ఆలోచించాకనే చెబుతున్నాను. కేవలం ఒక శాఖ కానందుకు నేనూ, వసంతా విడివిడిగా జీవించాలని నిర్ణయించడం అన్యాయం. అమ్మా, నాన్నా ఏమన్నా నేను వసంతని వదులుకోలేను. వాళ్లిద్దరూతప్ప అందరూ మా వివాహాని కంగీకరించారు. వచ్చే ఆదివారం ఉదయం వేణుగోపాలుడికోవెలలో పెళ్లి జరిగితీరుతుంది. మధ్యేనా వస్తావా, లేక నీకూ అమ్మా నాన్నలకిమల్లే నామీద కోపమేనా?"

"తొందరపడకు శేఖర్. కొంచెం పరిస్థితి అర్థం చేసుకో. మనకీ, మన తల్లిదండ్రులకీ ఒక తరం తేడా ఉంది. నువ్వు శాఖాంతరమేకాదు కులాంతరం చేసుకున్నా నే నామోదించగలను. కాని అమ్మా నాన్నల విషయం వేరు. వాళ్ల వయసులో మార్పుని స్వీకరించగలగడం

ఒకరి అదృష్టానికో, దురదృష్టానికో వేరొకరు కర్తలుకారు. అంధకారమయమైన జీవితంలోకి వెలుగు తొంగిచూచే క్షణాలూ ఉంటాయి. వాటికి స్వాగతం చెప్పడం ధర్మం చరిత్ర పునరావృత్తం అవుతుందేమోగానీ, జీవితంలోని యధార్థ సంఘటనలు మాత్రం పునశ్చరణకు మాత్రమే మిగిలిపోతాయి.

---

అంత సులభం కాదు. నువ్వు కొంచెం నిగ్రహం చూపితే..."

"ఇక నిగ్రహాని కవకాశం లేదక్కా! ఇప్పటికే చాలా ఆలస్యమైంది. వసంత కిచ్చిన మాట ప్రకారం ఆదివారం జరిగితీరవలసిందే"

"శేఖర్! నువ్వూ, వసంతా ప్రేమించుకున్నారా?"

"వసంతను చూశాక ఆ ప్రశ్న ఎలా వేయగలుగుతున్నావక్కా? మేము ప్రేమల జోలికి పోలేదు."

"మరి?"

"మొదటిసారిగా వసంతను చూసినప్పుడు 'ఈమెతో నా జీవితం సుఖంగా సాగిపోతుంది' అనిపించింది. మరోసారి చూశాక నా ఊహ స్థిరపడింది. మెల్లిగా ఆ విషయం వసంతకు చెప్పాను. నేనన్నా, నాతో జీవించడమన్నా తనకూ ఇష్టమే అన్నది. తరవాత ఆమె సూచనప్రకారం ఆమె తల్లిదండ్రులతో ఆ సంగతి చెప్పాను."

"ఊఁ..."

"వా రంగీకరించారు. నేను అమ్మనీ, నాన్నగారినీ వెళ్లి వాళ్లతో మాట్లాడమంటే వినలేదు. ఆఖరికి వసంత తల్లిదండ్రులు అమ్మా నాన్నలతో సంప్రదింపులు జరపడానికి వచ్చినా తిరస్కరించారు.

ఎవరు కాదన్నా వసంతని నేను చేసుకుంటానని వాళ్లతో ఖచ్చితంగా చెప్పాను. విశాలహృదయులూ, సుసంస్కారులూ కనక వసంత తల్లిదండ్రులు వసంతను నా కివ్వడానికీ, పెళ్లి జరిపించడానికీ ఆమోదించారు."

"చూడు, తమ్ముడూ, మీ వివాహాన్ని ఆమోదించిన వసంత తల్లిదండ్రులు విశాలహృదయులు కారనను కానీ కేవలం నీ ప్రతిపాదనలు తిరస్కరించారన్నంతమాత్రాన అమ్మా నాన్నల మనసులని తప్పుగా అంచనా వెయ్యకు. ఎవరి ఉద్దేశాలు వారివి. లోతుమనుషుల నర్థం చేసుకోడం సులభం కాదు."

ఇచ్ఛాపురపు రామచంద్రం

"సరేలే" మౌనం విచ్ఛిన్నం చేశాడు శేఖర్.

నీరజ ఒక నిర్ణయానికి వచ్చినట్టుంది.

"ముసలితనం వచ్చినా శేఖర్ పెద్దగ ఆహారం చేసుకోడు. అతని ప్రక్కనున్నా... వసంతలోని ప్రత్యేకత... వసంతలోని వైశిష్ట్యం పోగొట్టుకున్నాడు. ఇప్పుడైనా అమ్మా నాన్నలను ఒప్పించడము సబబుగా ఉంటుంది."

ఆఖరికి తల్లిదండ్రులను కూడా ఒప్పించి ఆ వివాహానికి అంగీకరింపజేసింది నీరజ...

* * *

"ఏ... వి... టా..."

"ఓ! నీవా... ఓ! లోపలకు వెళ్లి స్విచ్ వెయ్యండి" అని ఆమె శేఖర్ గదివంక కదిలింది.

రాజశేఖరం ఇంకా చీకటిలోనే కూర్చున్నాడు. అతను వదులుతున్న సిగరెట్ పొగమాత్రం ఆ చీకటిలో కొంచెం తెల్లగా తిరుగాడుతోంది. ఒక్కసారి దీపం వేసింది నీరజ.

తలెత్తి చూశాడు శేఖర్. "నువ్వా, అక్కా!"

"ఎంత కాలం ఇలా ఉండబోతావు?"

"ఏమీ లేదు." గాఢంగా అన్నాడు.

"నాకు తెలుసు. మాలతిని గురించి ఆలోచిస్తున్నావ్ నువ్వు. ఔనా?" అంటూ దీపం ఆర్పింది.

"దీపం తీసేశావేం?"

"మనం మాట్లాడుకుందుకు చీకటే అనుకూలంగా ఉంటుందని" అని కొంచెం ఆగి మళ్లీ అన్నది నీరజ.

"మాలతిని గురించే ఆలోచిస్తున్నావు కదూ?"

చీకటి మళ్లీ స్థిరపడ్డాక అతనన్నాడు: "నిజమే. నా ముందు చెప్పకుండా ఎందుకేర్పాటు చేశావక్కా పెళ్లిచూపులు?"

"ముందు చెబితే నువ్వు అంగీకరించవని!... అసలు మాలతిని చూశాక చాలా ఆకస్మికంగా అటువంటి ఉద్దేశం కలిగింది. అయినా నిశ్చయమాత్రము ఇరుగున పెట్టకుండా చాలా నిరాడంబరంగా జరిపించాలని తలంచాను?"

అతను ఏమీ అనలేదు.

"మాలతి ఎలా ఉంది?"

"వసంతపోలికలు చాలా ఉన్నాయి మాలతిలో."

ఆ గొంతులోని బాధకూ, భయానికీ, నైరాశ్యానికీ నీరజ చాలా చలించిపోయింది.

"నా మాట విని మాలతిని చేసుకుందుకు అంగీకరించు."

ఆమె కంఠం చాలా ఆర్ద్రంగా ఉంది.

"వద్దక్కా, వద్దు. నా దురదృష్టం నాతోనేపో, వసంతతోనూ అంతమవనీ. మళ్లీ మాలతి జీవితం కూడా ఎందుకు బలికావాలి?"

ఈసారి నీరజ ఏమాత్రము నిగ్రహించుకోలేక పోయింది. కానీ ఆ చీకటిలో ఆమె కళ్లనుకానీ, ఆ కళ్లలోని నీటినికానీ అతను కొంచెమైనా చూడలేక పోయాడు.

"చూడు తమ్ముడూ, ఒకరి అదృష్ట దురదృష్టాలకు వేరొక రెప్పుడూ పూర్తిగా కారణభూతులు కాలేరు. జీవితాంతము చీకటేనా? వెలుగు తొంగిచూడబోయే క్షణాలలోనయినా అవకాశం ఇవ్వడం మన కర్తవ్యం.

రాజేశ్వరి కాదన్నావు ... మంజులని కాదన్నావు . . . కాని మాలతి విషయం వేరు. ఈసారీ నువ్వు విముఖతనే ప్రదర్శిస్తే నీ చేతులతో నువ్వే నీ జీవితాన్ని నాశనం చేసుకున్నట్లవుతుందేమో!

ఒక్కసారి బాగా ఆలోచించు. గతాన్ని, జ్ఞాపకాలని మరిచిపోవడం సాధ్యమని నే ననుకోను. కాని బాధాకరమైన వాటినించి నీకు విముక్తి కావాలి. వర్తమానంకూడా ముఖ్యమని మరిచిపోకు.

గతం ఎన్నటికీ పునరావృత్తం కాబోదు.

గతంలో మన అమ్మా నాన్నా ఉండేవారు. ఇప్పుడేరీ? లేరు. అంతమాత్రాన వారికోసం విచారిస్తూ కూర్చోవలసిందేనా అనుక్షణమూ?"

ఆమె స్వరంలోని హెచ్చరికవంటి కటువు విస్మయపడి ఆమె కళ్లల్లోకి చూడబోయాడు. కాని నీరజ త్వరత్వరగా ఆ గది వదిలి లోపలికి వెళ్లిపోయింది. అతను తన ప్రయత్నం పూర్తిగా విరమించుకున్నాడు. మళ్లీ ఒంటరితనంలో మిగిలిపోయాడు శేఖర్.

సాయంత్రం అయిష్టంగా చూసిన మాలతి మళ్లీ అతని మెదడును ఆక్రమించుకోసాగింది.

చీకటి . . . ఒంటరితనం . . . ఒంటరితనంలో మాలతి జ్ఞాపకాలు, వాటిలో మళ్లీ వసంత జ్ఞాపకాలు... గజిబిజిగా ... అసౌఖ్యంగా ... భరించలేక అతను దీపం వేశాడు.

ఇంతలో నీరజ వచ్చి భోజనానికి పిలిచింది.

డైనింగ్ టేబుల్ ముందు బావగారి కెదురుగా కూర్చున్నాడు శేఖర్. ఇద్దరికీ నీరజ వడ్డిస్తున్నది.

"మాలతినిగురించి నీ అంగీకారం తెలిపితే త్వరలో వాళ్ళకి తెలియజేస్తాను."

శేఖర్ ఏమీ అనకుండా భోజనం చెయ్యసాగాడు.

"వాళ్ళు మన అభిప్రాయంకోసము, నిర్ణయం కోసము ఆత్రంగా చూస్తూ ఉంటారు. అదీకాక మాలతి తండ్రి నాకు పరిచితుడుకూడా!"

". . . . ."

ఆ మౌనం భరించలేక విసుగ్గా అన్నాడు విశ్వం- "నీ మౌనానికి అర్థమేమిటో నా కవగతం కావడంలేదు. పోనీ, నీరజా, నువ్వయినా చెప్పు" అని భార్యవంక కూడా తల తిప్పేడు చివరివాక్యం అంటున్నప్పుడు. నీరజకూడా ఏమీ అనలేదు.

"నే నంగీకరించలేదని రాసెయ్యి." మెల్లిగా అన్నాడు శేఖర్.

చాలా దెబ్బతిన్నట్లు విశ్వం శేఖర్ ముఖంలోకి చూసి "ఊఁ. నిర్ణయం నీ నోట వినడం ఇదేమీ మొదటిసారి కాదు. కాని మాలతి విషయంలో కూడా ఇలాగే నిశ్చయించుకుంటావని నే ననుకోలేదు. నువ్వు అందమైనవాడివి, ఐశ్వర్యవంతుడివి కావచ్చు. కాని మాలతి నీకేమీ తీసిపోదనిమాత్రం గ్రహించు."


"నా ఉద్దేశం అదికాదు."

"మరి?"

"మాలతికి నేనే తగనని!"

అపరిమితమైన జాలితో చూసింది నీరజ శేఖర్‌వంక.

"ఈ సంబంధం ఖాయమౌతుందనుకుని జాతకం కూడా పుచ్చుకుని సాయంత్రం సిద్ధాంతికి చూపాను. సరే. మరోసారి ఆలోచించు. జీవితంలో స్త్రీ



వివాహసర్వం చాలా అవసరం. అవివాహితుడుగా ఉండి ఆ వ్రతభంగమాత్రం మహాపాపం!"

శేఖర్ ప్లేటులో చెయ్యి కడిగేసుకున్నాడు.

జాతక లేనిజమైతే వసంత తనకు దూరమయ్యేదా? ఇదంతా ఒక నాటకం అనుకుంటూ మళ్ళీ తన ఏకాంతంలోకి వెళ్ళిపోయాడు.

* * *

పాగసుం[త్రం అయిదు దాటింది.

లఫ్ నించి వచ్చి అదే రూములోనే కూర్చున్నాడు శేఖర్.

నీరజ అతని గదిలో ప్రవేశించి "నే నలా మిసెస్ ... ఇంటికి వెళుతున్నాను పార్టీకి హాజరవటానికి. ... కూడా ... అలాగే అక్కడికే వస్తానన్నారు. ... ఉంటావుగా" అంటూ తాళా ...

"...వ్వా పిలిచారు కదూ?"

"... నువ్వు రా వవసరంలేదులే. అదసలే ...కి జరుగుతున్న పార్టీ."

"...!"

"నా ఉద్దేశం—నువ్వా వాతావరణంలో ఇమడలేవని."

"...రే, వెళ్ళు."

టాక్సీలో వెళ్ళిపోయింది నీరజ.

ఒతను తిరిగి కిటికీలోంచి చూడసాగాడు. కిటికీ అవతల సాయంసంధ్య అవతరిస్తూంది.

ఎర్రని ఆకాశపు మూలలో మేఘాలు...ఒంటరిగా... ...గా...

...సమయం సమీపిస్తూంది.

ఇక చీకటిపడటానికి ఆట్టే వ్యవధి లేదు.

...బెల్—

ధ్యానభంగమైన మునిలా అత నావంక చూసి తలుపు తెరిచాడు. మరుక్షణం అతను ఆశ్చర్యంతో స్థాణువే అయ్యాడు.

"నీరజ ఇంట్లో లేరా?"

క...ం తేరుకుని అడ్డంగా తల తిప్పాడతను లేదన్నట్టు.

"కొంచెం మంచినీళ్ళిస్తే...చాలా అలిసిపోయాను."

అతను స్క్వాష్ కలిపి తెచ్చేంతలో ఆమె సోఫాలో కూర్చుంది.

ఆమె గ్లాసు పూర్తిచేసి "థాంక్స్. నీరజగా ...కి వెళ్ళారు?" అంటూ ప్రశ్నించింది.

"... పార్టీకి. ఒక గంటలోగా రాదేమో?"

... ఆమె అక్కడినుంచి కదలలేదు.

శేఖర్‌కి చాలా ఇబ్బందిగా ఉన్నట్టు అతని కదలికలే ...

"నే నిలా ఎందుకువచ్చానో మీకు తెలియదనుకుంటా..."

"నీరజతో . . . మాట్లాడ్డానికి . . . "

"అది పూర్తిగా నిజంకాదు. మీతో మాట్లాడాలనే వచ్చాను."

అప్రతిభుడై చూశాడతను. మాలతి... తనతో...? పెళ్ళిచూపులనాడు ఆట్టే తల ఎత్తకుండా కూర్చున్న ఆమేనా ఈమె?

"ఆవేళ మీరు జరిపిన ఇంటర్వ్యూ మరిచిపోలేదనుకుంటాను."

". . . . . . ."

"అందుతో నేను ఓడిపోయామకూడా!"

". . . . . . ."

"మిమ్మల్ని బాధించే ఉద్దేశం నాకు లేదు. నేను ఓడిపోయినందుకు ఎన్ను నేనే వదిపెట్టుకోలేక నాలుగురోజులూ తెగ సతమతమయ్యాను. నన్ను మీ రెందుకు కాదన్నారో కొంచెం కారణాలు చెబితే, నా లోపాలు నేనే తెలుసుకోగలుగుతాను. ప్లీజ్... చెబుతారు కదూ?"

"లోపాలున్నది మీలో కాదు. నాలోనే."

"నేను నమ్మలేకపోతున్నాను."

తడబడుతూ అన్నాడు శేఖర్: "నాలుగేళ్ళక్రితం వసంతనట్ల ఆకర్షితుడినై చాలా సాహసించి పెళ్ళి చేసుకోబోయాను. కాని—నన్నేదో శాపం వెంటతరిమి పెళ్ళి ముందురోజున ఆమె మరణించింది. నే నేఅమ్మాయిని చేసుకోవాలనుకున్నా ఆమె కూడా వసంతలాగే అయిపోతుందన్న భయం నాలో ప్రవేశించింది.

క్షమించండి, మాలతీ. పెళ్ళిచూపులు నా అనుమతి తీసుకోకుండా నీరజే ఏర్పాటుచేసింది. ఏమాత్రం ముందు తెలిసినా ఈ పరిస్థితి రానిచ్చే...వాడిని కాను.

అదికాక మీలో వసంత పోలికలు చాలా ఉన్నాయి. అందుకనే మిమ్మల్ని . . ." అని ఆగిపోయా డతను. నిజానికి అలా కారణం చెప్పుకోడం అతని కేమాత్రమూ ఇష్టంలేదు.

కొద్దిక్షణాలు అతనిముఖంలోకి చూసి భావగర్భి...గా మందహాసంచేసి, "ఈ శతాబ్దంలోకూడా మీవంటి మన్నితమనస్కులూ, పిరికివాళ్ళూ ఉంటారంటే నమ్మలేకపోతున్నాను" అంది మాలతి.

శేఖర్ తెల్లబోయి చూశాడు.

"సారీ! మీ భయం నా కర్థమైంది. నన్ను పెళ్ళిచేసుకోబోతే నేనుకూడా వసంతలాగే మరణిస్తానని మీ అనుమానం! కాని మీ అనుమానం ఆధారరహితమైనదీ, అర్థం లేనిదీ. ఒకసారి విధి వక్రించినంతమాత్రాన జీవితం ఎప్పుడూ అలాగే మిగిలిపోదు."

"మీకు తెలియదు, మాలతీ, నా శాపం."

"ఈ యుగంలో శాపాలూ, అవీ ఏమీ లేవు. ఒక్కటి వినండి. ఏమీ దాచకుండా మీగురించి నిజం చెప్పారు. కాని అది తెలిసే నేను సాహసించదాని కంగీకరిస్తున్నాను. దీని ఫలితాలకూ, పరిణామాలకూ మీ రేంతమాత్రమూ బాధ్యులు కారు. మీ జీవనగమనం మార్చేందుకు నాకు ఒక్క అవకాశం ప్రసాదించండి.

నాకు నిశ్చయంగా తెలుసు. నా జీవితం వసంతలాగా అర్థాంతరంగా ముగిసిపోదు. నాకు ఆయుర్దాయం చాలా ఎక్కువ."

"...రోసారి . . ."

"సారీ, మీరేం చెప్పినా మీ భయాలు నన్నేమాత్రమూ మార్చలేవు. మీ నిర్ణయం మార్చుకోండి. మీ కోసం కాకపోతే నాకోసమైనా సరే. . ."

హఠాత్తుగా విస్మయించింది మాలతి.

పావుగంటలోగానే తిరిగివచ్చింది నీరజ. ఆమెతో పాటు విశ్వం.

"శేఖర్! మీ భావ మాలతి తండ్రికి ఉత్తరం రాయాలని తొందరపడుతున్నారు."

"నే నంగీకరిస్తున్నా నే వ్రాయమను."

విశ్వం తెల్లబోయి చూశాడు, శేఖర్ ఇంత త్వరగా ఎందుకు మారిపోయాడా అన్న సందేహంతో.

"అంగీకరించినట్లయితే ముఖాముఖినే చెప్పవచ్చారు."

"సరేకానీ, రాఘవన్ ఇంటికి వెళ్ళలేదా?"

"ఆ పార్టీ ఇవాళకాదు—రేపు. అందరమూ కలిసే వెళదాం" అని నవ్వింది నీరజ. అంతలోనే ఆమెకు మాలతి గుర్తుకువచ్చింది.

'కంగ్రాట్స్, మాలతీ. కష్టపడి ప్రాక్టీస్‌చేసిన పాత్రను చాలా విజయవంతంగా నిర్వహించావు. శేఖర్ జీవితంలో అమృతం చిలికిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు' అనుకుంటూ శేఖర్‌ముఖంలోకి చూసింది.

శేఖర్ ఏదో ఆలోచిస్తున్నట్టు ఎటో చూస్తున్నాడు. ★

## కౌముదీ విహారం

—రవికుమార్

